# సేంద్రియం వైపు..రైతుల చూపు

- విరివిగా పశువుల ఎరువు వినియోగం
- భూసార పరిరక్షణకు ప్రాధాన్యం
- తక్కువ ఖర్చుతో అధిక లాభం



లారీలో తెచ్చిన సేంద్రియ ఎరువును పొలంలో చల్లుతున్న రైతు

రుద్రంగి, డిసెంబర్ 7: రసాయనిక ఎరువుల వాడకంతో భూసారం దెబ్బతిని పంట దిగుబడి తగ్గిపోతుండడంతో అన్నదాతలు సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపుతున్నారు. పశువుల పేడను వాడుతూ, భూసార పరిరక్షణకు చర్యలు చేపడుతున్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రసాయన రహిత ఎరువులు వాడుతున్నారు. రుద్రంగి మండలకేంద్రంతో పాటు గిరిజన తండాల రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిస్తున్నారు. స్థానికంగా లభించే పశువుల పేడను ఎరువుగా వినియోగిస్తున్నారు. ఆవుల, బర్రెలు, మేకలు, గొర్రెల పేడను విరివిగా వాడుతున్నారు. సేంద్రియ ఎరువుల వాడకంతో నేలలో మిత్ర పురుగులు, వానపాములు వృద్ధి చెందడంతో పాటు సేంద్రియ కర్బనం పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. నేలలో నీటి నిలువ సామర్థ్యం పెరగడంతో పాటు గుల్లగా మారి మొక్కల వేర్లకు గాలి ప్రసరణ సరిగా జరగడానికి దోహదపడుతుంది. మొక్కలకు మేలు చేసే బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వృద్ధి చెందుతాయి. పంటల ఎదుగుదలకు వినియోగించే భాస్వరం, నత్రజని, పొటాష్ వంటి ఎరువులను కరిగించి మొక్కలకు అందిచడంతో సేంద్రియ ఎరువులు వాహకాలుగా పని చేస్తుండడంతో వాటి వాడకాన్ని పెంచుతున్నారు. పశు సంపద ఉన్న రైతులు సేకరించిన పేడను ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లతో పొలాలకు తరలిస్తున్నారు. కుప్పలుగా పోసి పొలమంతా వెదజల్లుతున్నారు. పశువులు లేని రైతులు ఇతర ప్రాంతాల నుంచి పేడను కొనుగోలు చేసి తీసుకొని వస్తున్నారు. లారీ పశువుల పేడకు రూ.10 వేల నుంచి రూ. 15 వేల వరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. ట్రాక్టర్ లోడ్‌ను రూ. 4 వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చు చేస్తున్నారు.

### సేంద్రియ ఎరువులే పంటలకు మేలు..



సేంద్రియ ఎరువులు వాడకాన్ని పెంచితే పంటలకు మేలుచేసే బ్యాక్టీరియా, శిలీంధ్రాలు వృద్ధి చెంది పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉన్నది. దీర్ఘకాలిక పంటలైన వరి, పత్తి, పసుపు, కంది సా గు చేసే ఎకరానికి నాలుగు నుంచి ఎనిమిది ట న్నుల వరకు పశువుల వ్యర్థాలు వేయాలి. మూడు నెలల పంటలైన శనగ, నువ్వులు, పెసర వంటివి వేస్తే ఎకరానికి నాలుగు టన్నులు సరిపోతుంది.

-దుర్గరాజ్, మండల వ్యవసాయ అధికారి

# ఎన్నికల సిబ్బందికి జ్ఞాపికల ప్రదానం



ఆర్వో అరుణశ్రీకి జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

జ్యోతినగర్, డిసెంబర్ 7: అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ మేరకు గురువారం ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని కాకతీయఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జే అరుణశ్రీ, రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, మీడియా అండ్ కమ్యూనికేషన్ నోడల్ అధికారి రజినితో పాటు సిబ్బందిని శాలువలతో సన్మానించి మెమొంటోలను ప్రదానం చేశారు.

### బల్దియా మెప్మా డీఎంసీకి అభినందనలు

కోల్‌సిటీ, డిసెంబర్ 7: రామగుండం నగర పాలక సంస్థ మెప్మా డీఎంసీగా విధులు నిర్వర్తించిన రజనిని జిల్లా కలెక్టర్ ముజమ్మీల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన ఎన్నికల సిబ్బందిని గురువారం అభినందన సభలో జిల్లా కలెక్టర్ జ్ఞాపికలు అందజేశారు. ఇందులో భాగంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మెప్మా డీసీసీ రజనీ ఎన్నికల మీడియా నోడల్ అధికారిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, ఎప్పటికప్పుడూ ఎన్నికలకు సంబంధించిన సమాచారం మీడియా సంస్థలకు సకాలంలో అందించారని ప్రశంసించారు.



మెప్మా డీఎంసీకి జ్ఞాపికను అందిస్తున్న కలెక్టర్

# బాధిత కుటుంబానికి పుట్ట మధూకర్ పరామర్శ



ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

కాటారం, డిసెంబర్ 7: కాటారం మండలం గుమ్మళ్లపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైంది. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ ప్రమాదస్థలాన్ని సందర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించా రు. గుమ్మళ్లపల్లికి చెందిన సోయం పద్మ, మల్లయ్య ఉంటున్న ఇల్లు ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు పూర్తిగా దగ్ధమై రోడ్డున పడ్డ విషయం తెలుసుకొని ఆయన బాధితులను పరామర్శించారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడిన ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారికి సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు.

## ఏఐటీయూసీని గెలిపించండి

గోదావరిఖని, డిసెంబర్ 7: ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని ఆ సంఘం కేంద్ర కార్యదర్శి కేస్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోచం కార్మికులను కోరారు. గురువారం ఆర్జీ-1 సివిల్ డిపార్ట్‌మె ంట్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. పోరాటాల చరిత్ర కలిగిన యూ నియన్‌గా ఉన్న ఏఐటీయూసీ 7వ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుస్తుం దని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్మికులందరూ అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు గండి ప్రసాద్, రాజబాబు, శంకరయ్య, లక్ష్మీనారాయణ, దేవయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సింగిల్ విండో కార్యాలయ భవనం

# ‘సింగిల్ విండో’కు సొంత భవనం

- పొత్కపల్లిలో సకల హంగులతో నిర్మాణం
- హర్షంవ్యక్తం చేస్తున్న రైతాంగం

ఓదెల, డిసెంబర్ 7: మండలంలోని పొత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి 62 సంవత్సరాల తర్వాత సొంత భవనం అందుబాటులోకి వచ్చింది. మండలంలో 22 గ్రామాలు ఉండగా పొత్కపల్లి సహకార సంఘం ఒక్కటే ఉంది. ఇది 1962-11-20న స్థాపించారు. 62 ఏండ్ల నుంచి అద్దె భవనాల్లోనే కొనసాగుతూ వస్తున్నది. గతంలో అనేకమార్లు సొంత భవనం నిర్మించాలని రైతులు కోరినా ఏ ప్రభుత్వం, నాయకులు పట్టించుకోలేదు. ప్రస్తుతం సహకార సంఘ కార్యాలయంతో పాటు రైతులకు ఎరువులు అందించడానికి గోదాంలను రూ. 60 లక్షలతో కొత్త భవనాలను నిర్మించారు. పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉన్నా యి. మండలానికి ఒకే సహకార సంఘంగా జిల్లాలోనే పెద్ద సంఘంగా ఉన్నా ఇన్ని ఏండ్లు సొంత భవనం కల్పించాలని ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఇప్పుడు కేసీఆర్ ప్రభుత్వంలో సొంత భవన నిర్మాణానికి నిధులు ఇచ్చి పనులు పూర్తికావడంపై రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. త్వరలోనే ఈ భవనాలను ప్రారంభించనున్నారు.



చికితను సన్మానిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు

# ఆర్చరీ విజేత చికితకు ఘన సన్మానం

ఎలిగేడు,డిసెంబర్ 7: పేద కుటుంబంలో పుట్టి ఇటీవల గోవాలో జరిగిన జాతీయస్థాయి మహిళా కాంపౌండ్ ఆర్చరీ పోటీల్లో బంగారు పతకం సాధించిన తానిపర్తి చికితను గు రువారం ఎలిగేడు పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ బూర్ల సింధూజ, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. చికిత ప్రపంచ స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. ఆమె జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటి పతకాలు గెలుచుకున్న చికితను యువ క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో చికిత మరింత గొప్పగా రాణించాలని అభిలషించారు. కార్య క్రమంలో తానిపర్తి శ్రీనివాసరావు(చికిత తండ్రి), బూర్ల వెంకటసత్యం, చింతకుంట మ నోహర్ రావు, అమ్ముల రమేశ్, న్యాతరి సం పత్, గంధం విక్రమ్, బండ అశోక్, కుడుదుల నరేశ్, అమ్ముల రాములు, కుడుదుల తిరుపతి, అమ్ముల కుమార్, శంకరయ్య తదితరులు ఉన్నారు.



వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

# ట్రినిటీలో లింక్‌డ్ ఇన్ సర్వీసెస్‌పై వర్క్‌షాపు

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 7 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఇనిస్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఫేస్ ప్రేప్ సహకారంతో లింక్‌డ్ ఇన్ సర్వీసెస్‌పై గురువారం వర్క్‌షాప్ నిర్వహించారు. సంస్థ ప్రతినిధి ఎం రోహిత్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. లింక్‌డ్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ యాక్టివేషన్‌పై కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్ వివరించారు. విద్యార్థులు 25వేలకు పైగా నూతన టెక్నాలజీ కోర్సులను నేర్చుకోవడానికి దోహదపడుతుందరి తెలిపారు. నూతన సాంకేతికతను పెం పొందించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేషన్, సురేశ్, రాజిరెడ్డి, డాక్టర్ కౌసల్య, మధు శేఖర్, స్వాతి, కృష్ణయ్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.